# నేడు సురవరం సంస్మరణ సభ



**-హాజరుకానున్న కూనంనేని, బాగం**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** సిపిఐ జాతీయ సమితి మాజీ ప్రధాన కార్యదర్శి, నిష్కలంక ప్రజా నాయకుడు, అమరజీవి సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ కొత్తగూడెం క్లబ్‌లో జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్‌పాషా నేడొక ప్రకటనలో తెలిపారు. 60 ఏళ్ల ప్రజాజీవితంలో విద్యార్థి దశ నుంచి జాతీయ స్థాయి వరకు అనేక ప్రజా ఉద్యమాలకు సురవరం నేతృత్వం వహించారని ఆయన తెలిపారు. ఆయనను స్మరిస్తూ నేటి తరాన్ని ప్రజా ఉద్యమాలకు సన్నద్ధం చేసేందుకు ఈ సంస్మరణ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తో పాటు వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు పాల్గొంటారని ఆయన తెలిపారు. సంస్మరణ సభకు పెద్ద సంఖ్యలో హాజరై మహానేతకు నివాళులర్పించాల్సిందిగా ఆయన కోరారు.


www.prajapaksham.in

ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్తంభాద్రి భద్రాద్రి

మంగళవారం | 09 | సెప్టెంబర్ | 2025




# కదం తొక్కిన వ్యవసాయ కార్మికులు

**-బికెఎంయు ఆధ్వర్యంలో ప్రదర్శన.. కలెక్టరేట్ ఎదుట ధర్నా**




**-హామీలు అమలుచేయకపోతే పోరాట కార్యాచరణ**

**-పింఛన్ల పెంపు, మహాలక్ష్మి పథకం సత్వరమే అమలు చేయాలి**

**-సిపిఐ నేత బాగం**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఖమ్మంలో వ్యవసాయ కార్మికులు కదం తొక్కారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో తెచ్చిన సవరణలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (సిపిఐ అనుబంధం) ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మంలో


మిగతా 2లో..


## పోడుదారులపై
# దాడులు ఆపాలి

**-సాగులో ఉన్న ప్రతి ఎకరాకు పోడు పట్టాలు ఇవ్వాల్సిందే..**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా**

**-బికెఎంయు, సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి**

**-వేలాదిగా తరలివచ్చిన పోడు రైతులు, వ్యవసాయ కార్మికులు**




**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** అనాదిగా పోడు సాగుచేసుకొని బుక్కెడన్నం తింటున్న గిరిజన, గిరిజనేతర పోడు సాగుదారులపై అటవీ శాఖ అధికారులు జరుపుతున్న దాడులు, దౌర్జన్యాలకు స్వస్తి చెప్పి, పేదలు స్వేచ్ఛగా సాగుచేసుకొనే వెసులుబాటు కల్పించాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా కోరారు. వ్యవసాయ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, వలస ఆదివాసీలకు కులధృవీకరణ పాత్రలు అందించాలని డిమాండ్ చేస్తూ బికెఎంయు రాష్ట్ర శాఖ పిలుపులోభాగంగా


మిగతా 2లో..


## అభివృద్ధి పనుల్లో
# వేగం పెంచాలి




**-వచ్చే జూన్ నాటికి రిటైనింగ్ వాల్ పూర్తి చేయాలి**

**-గతంలో జరిగిన నష్టం మరల జరగొద్దు**

**-పనుల పురోగతిపై మంత్రి తుమ్మల సమీక్ష**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** అభివృద్ధి పనుల్లో వేగం పెంచి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం వీడియోస్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మున్నేరు రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి, ఖిల్లా రోప్ వే పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ మున్నేరు వరదల నుండి


మిగతా 2లో..


## యూరియా కోసం
# రైతుల తోపులాట

**సొమ్మసిల్లి పడిపోయిన మహిళా రైతు**



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** యూరియా కోసం రైతులు బారులు తీరారు. వచ్చిన కొద్దిపాటి యూరియా కోసం వందలాది మంది రైతులు బారులు తీరారు. దీంతో రైతు మధ్య తోపులాట జరిగింది. ఈ తోపులాటలో ఓ మహిళా రైతు సొమ్మసిల్లి పడిపోయింది. నేలకొండపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద సోమవారం స్థానిక సోసైటీ ఆధ్వర్యంలో యూరియా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నారు. కాగా విషయం తెలుసుకున్న రైతులు పెద్ద ఎత్తున రైతు వేదిక వద్దకు చేరుకున్నారు. ఉదయం నుంచే రైతులు రైతు వేదిక వద్ద జాతర ను తలపించే విధంగా తండోపతండాలుగా వచ్చారు. రైతులను వరస క్రమంలో రావాలని


మిగతా 2లో..

# కదం తొక్కిన వ్యవసాయ కార్మికులు




(మొదటిపేజీ తరువాయి)

భారీ ప్రదర్శన నిర్వహించారు. ఎస్ఆర్ గార్డెన్ సమీపం నుంచి కలెక్టరేట్ వరకు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వ్యవసాయ కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన అగ్రభాగాన సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తాటి వెంకటేశ్వరరావు, సిద్దినేని కర్ణకుమార్ తదితరులు నడవగా కలెక్టరేట్ సమీపంలోని వైరా రోడ్డు నినాదాలతో హోరెత్తింది. ఆసరా పింఛన్లు పెంపుదల చేయాలని, వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అమలు చేయాలని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, మహాలక్ష్మి పథకాన్ని సత్వరమే అమలు చేయాలని వ్యవసాయ కార్మికులు నినదించారు. కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డిమాండ్స్‌తో కూడిన ప్లేకార్డులను ప్రదర్శించారు. భారీ సంఖ్యలో వ్యవసాయ కార్మికులు తరలి రావడంతో కలెక్టరేట్ వద్ద ఆందోళన పూరిత వాతావరణం నెలకొంది.

**హామీలు అమలు చేయకపోతే పోరాట కార్యక్రమం : బాగం**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఆందోళన తప్పదని ప్రజల పక్షాన పోరాట కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు హెచ్చరించారు. అధికారంలోకి వచ్చి 20 మాసాలు గడిచిన కొన్ని హామీల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని అవలంభిస్తుందన్నారు. సంపదను సృష్టించి హామీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వచ్చిన ఆ దిశగా అడుగులు వేయలేదని హేమంతరావు ఆరోపించారు. పింఛన్లు పెంచుతామని స్పష్టమైన హామీ ఇచ్చారని 20 మాసాల కాలంలో పింఛన్ల మొత్తాన్ని పెంచడం కానీ, కొత్త పింఛన్లు ఇవ్వడం కానీ జరగ లేదన్నారు. గత ప్రభుత్వం చెప్పినట్లుగా 57 ఏళ్లకే పింఛన్లు అమలు చేయడంతో పాటు వయో వృద్ధులైన వ్యవసాయ కార్మిక దంపతులకు పింఛన్లు వర్తింపజేయాలని హేమంతరావు డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకంలో రూ. 2,500 మహిళల ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారని ఇంత వరకు ఆ పథకాన్ని ప్రారంభించ లేదన్నారు. రైతు భరోసా మొదలు వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో ఏడాదికి రూ. 12వేలు జమ చేస్తామని



ప్రకటించారని కానీ ఇంత వరకు ఏ వ్యవసాయ కార్మికుని బ్యాంకు ఖాతాలో సొమ్ము జమ చేయలేదన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఉచిత బస్సుతోనే హామీలు నెరవేర్చినట్లు కాదని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు అన్యాయం చేసే దిశగా పయనిస్తుందని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సవరణ తీసుకువచ్చి ఉపాధి హామీ పథకానికి కార్మికులను దూరం చేసే ప్రయత్నం చేస్తుందని బాగం తెలిపారు. తక్షణమే సవరణ ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలని రెండు సార్లు ఫోటో పద్ధతిని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆందోళనను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ప్రసంగించగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తాటి వెంకటేశ్వరరావు, సిద్దినేని కర్ణకుమార్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఏపూరి లతాదేవి, ఎస్‌కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, బిజి క్లెమెంట్, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, సిహెచ్ సీతామహాలక్ష్మి, పగడాల మల్లేష్, ఏపూరి రవీంద్రబాబు, దండు ఆదినారాయణ, మేకల శ్రీనివాసరావు, మిడికంటి వెంకటరెడ్డి, ఏనుగు గాంధీ, యానాలి సాంబశివరెడ్డి, కూచిపూడి రవీందర్, ఎంఎ రహీం, ఇటికాల రామకృష్ణ, దూసరి గోపాలరావు, శాఖమూరి శ్రీనివాసరావు, కాశనబోయిన అయోధ్య, మేళ్ళచెరువు వీరబాబు, దొబ్బల వెంగళరావు, సింగారపు సత్యనారాయణ, గోగుల ఆది, బోడా చీనా, మేళ్లచెరువు వీరబాబు, పగిళ్ల వీరభద్రం, నూనె శశిధర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

(మొదటిపేజీ తరువాయి)

నగరవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా మున్నేరుకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టామన్నారు. రూ. 690 కోట్లతో మున్నేరుకు ఇరువైపులా 17 కిలో మీటర్ల మేర రిటైనింగ్ వాల్ నిర్మాణానికి గాను ఇప్పటి వరకు 6.4 కిలో మీటర్ల మేర పనులు పూర్తి అయినట్లు తెలిపారు. మిగులు భూసేకరణ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని మంత్రి తెలిపారు. ఇరువైపులా పనులు సమాంతరంగా పూర్తయ్యేలా చూడాలన్నారు. గత వరదల్లో జరిగిన నష్టం మరల జరగొద్దని వచ్చే జూన్ లోపే నిర్మాణం పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులు నిర్ణీత సమయంలోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. రూ. 180 కోట్లతో చేపడుతున్న పనులు ఇప్పటి వరకు 53 శాతం పూర్తయినట్లు మంత్రి తెలిపారు. అగ్రిమెంట్ ప్రకారం మార్చి లోపల పనులు పూర్తి కావాల్సి ఉండగా వర్షాల కారణంగా వచ్చే మే నాటికి పనులు పూర్తి అవుతాయని మంత్రి తెలిపారు. పర్యాటకుల సౌకర్యార్థం ఖమ్మం ఖిల్లాపై నిర్మించనున్న రోప్‌వేకు భూసేకరణ పూర్తి అయినట్లు మంత్రి తెలిపారు. రూ. 29 కోట్లతో చేపట్టనున్న రోప్‌వే సివిల్ పనులు నెలాఖరుకు ప్రారంభించి వచ్చే జూలై నాటికి పూర్తి చేయాలన్నారు. నగరం చుట్టూ జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతుందన్నారు. ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారిపై ధంసలాపురం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి, మున్నేటిపై బ్రిడ్జి



పనులు జరుగుతున్నాయన్నారు. కలకత్తా, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లో సగ భాగం ప్రాంతాలకు ఖమ్మం మీదుగానే రాకపోకలు ఉంటాయన్నారు. ఖమ్మం నగరం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. నగరంలోకి రాకుండానే ఆయా గమ్య స్థానాలకు వెళ్తారన్నారు. ట్రాఫిక్ సమస్య ఉండదన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్, మెడికల్ కళాశాల, స్వామినారాయణ స్కూల్ త్వరలోనే అందుబాటులోకి వస్తాయని మంత్రి తెలిపారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్అండ్‌బి ఎస్ఈ యాకూబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, అధికారులు పాల్గొన్నారు.

పోడుదారులపై

# దాడులు ఆపాలి

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ భద్రాద్రి జిల్లా ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సాబీర్ పాషా పోడుసాగుదారులు, వ్యవసాయ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో పేదలు పోడుసాగు చేసుకొని పట్టెడు మెతుకులు తింటున్నారని, వీరి భూములు లాక్కొని మళ్లి అడవిలో దుంపలు తినే స్థితికి తీసుకురావద్దన్నారు. అనాదిగా సాగు చేసుకుంటున్న పోడు భూముల్లో కందకాలు తవ్వి, సాగులో ఉన్న పంటలను ధ్వంసం చేస్తూ, మొక్కలు నాటి బలవంతంగా భూములు లాక్కునే చర్యలు పేదాలపై పాలకులు యుద్ధం ప్రకటించినట్లుగా స్పష్టమవుతోందని, ఈ చర్యలు మానుకోవాలన్నారు. పోడు వ్యవసాయం గిరిజనుల హక్కని, ఈ హక్కును లాక్కునే చర్యలు మానుకొని అటవీ హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ద్వారా ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు అందుకున్న పోడురైతుల భూములను సైతం లాక్కుంటూ అమాయక గిరిజనులను భయభ్రాంతులకు గిరి చేస్తున్నారని, ఈ విధానం సరైందికాదన్నారు. ఉపాధి పథకాన్ని 200 రోజులకు పెంచి రోజుకు రూ.700ల కూలి చెల్లించాలని, సమగ్ర కేంద్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని ఏర్పాటు చేయాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని, మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని, ఇండ్లు లేనిపేదాలకు పక్కా గృహాలు మంజూరు చేయాలనే కార్మికుల డిమాండ్ న్యాయమైదని తక్షణమే వాటి అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి దశాబ్దాలక్రితం ఈ జిల్లాకు వచ్చి స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్న ఆదివాసీలకు ఎస్టీ ధ్రువపత్రాలు మంజూరి చేసి, సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. అనంతరం సమస్యల వినతి పత్రాన్ని అధికారులకు అందించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీసంశెట్టి పూర్ణచందర్ రావు, రేసు ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన సభ, ధర్నా కార్యక్రమంలో నాయకులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, నరాటి ప్రసాద్, ఎస్ డి సలీం, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, మువ్వా వెంకటేశ్వరరావు, బంధం నాగయ్య, ఎండి యూసుఫ్, పేరాల శ్రీనివాస్, అనంతనేని సురేష్, జి.రామకృష్ణ, సొప్క నాగేశ్వరరావు, సుంకిపాక ధర్మ, విజయ్, కొమరం హన్మంతరావు, బొర్రా కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల తోపులాట

(మొదటిపేజీ తరువాయి)

సూచించటంతో ఎక్కువ సేపు ఉండటం ఇబ్బందిగా ఉంటుందని భావించిన రైతులు వారి వెంట తీసుకొచ్చిన పట్టాదారు పాసు పుస్తకాలు జిరాక్స్ లను క్యూలో పెట్టారు. మండల వ్యవసాయాధికారి యం.రాధ వరస క్రమంలో రైతులకు కూపన్లు జారీ చేస్తుండుగా ఒక్కసారిగా రైతులు తోపులాట జరిగింది. అంతే అరుపులు, కేకల నడుమ గందరగోళంగా మారింది. దీంతో తొపులాట, ఆరుపుల కేకల వలన నేలకొండపల్లి కి చెందిన కె.మల్లమ్మ అనే మహిళ రైతు కు ఊపిరాడక ఒక్కసారిగా సొమ్మసిల్లి పడిపోయింది. సహచర రైతులు వెంటనే స్పందించి స్థానిక ప్రభుత్వ హస్పిటల్‌కు తరలించి ప్రథమ చికిత్స చేయించారు. ఒకే చోట ఇవ్వటం సాధ్యంకాకపోవటంతో గ్రామాల వారీగా ప్రత్యేక కౌంటర్ల ను ఏర్పాటు చేశారు. రైతులకు కూపన్లు వ్యవసాయాధికారులు, సొసైటీ అధికారులు, పోలీసు శాఖ అధికారులు కూపన్లు జారీ చేశారు. కాగా ప్రస్తుతం వచ్చిన యూరియా కే కాకుండా రానున్న యూరియా కు కూడ ముందుగానే కూపన్లు జారీ చేశారు.

# సెక్యూరిటీ సిబ్బందికి ఫస్ట్‌ఎయిడ్ ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతులు

**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** వారం రోజులపాటు జరుగనున్న యస్ పిసి సెక్యూరిటీ సిబ్బంది 36 వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతుల ప్రారంభం యస్ పి.సి. ట్రైనింగ్ సెంటర్, కొత్తగూడెం నందు జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి సి.హెచ్. లక్ష్మి నారాయణ, జనరల్ మేనేజర్ సెక్యూరిటీ మాట్లాడుతూ. ప్రతి యూనిఫాం సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్‌పై పూర్తి స్థాయి అవగాహన అవసరమని, అందులో భాగంగా యస్ పి.సి. విభాగములో ప్రతి సెక్యూరిటీ సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్‌పై శిక్షణనివ్వడం జరుగుతుందని తెలిపారు. తద్వారా సెక్యూరిటీ సిబ్బంది పనితీరు గణనీయంగా మెరుగు పడిందని తెలిపారు. అన్ని గనులు, డిపార్టుమెంట్ల వద్ద సెక్యూరిటీ సిబ్బంది ఉంటారని, ఎవరైనా ఉద్యోగులు ప్రమాదానికి గురైనపుడు కాని, ఆకస్మిక వ్యాధులకు గురైనపుడు కాని, వారిని ఆసుపత్రికి తరలించేలోపు అతనికి ప్రథమ చికిత్సను అందించి అతని ప్రాణాలు కాపాడవచ్చునని చెప్పారు. ఎక్కడైనా అగ్ని ప్రమాదము సంభవించినపుడు ఇక్కడ నేర్చుకున్న శిక్షణ ద్వారా దాన్ని సమర్ధవంతంగా ఎదుర్కొని, వాటిని ఆర్పివేయాలని, ఈ శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాల ద్వారా సేవ చేస్తూ, యస్‌పిసి విభాగము ప్రతిష్ఠను ఇనుమడింపజేసేలా విధులు నిర్వర్తించాలని అన్నారు. సమాజములో ఎవరికైనా ప్రథమ చికిత్స అవసరమైనపుడు వారికి కూడా సేవలనందించి సమాజములో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. సెక్యూరిటీ సిబ్బంది అందరూ ప్రతి రోజు శారీరక వ్యాయామం చేస్తూ, మంచి ఆహారపు అలవాట్లు కలిగి, దుర్వ్యసనాలకు దూరంగా ఉంటూ అందరికీ ఆదర్శప్రాయంగా ఉండాలని కోరారు. శిక్షణా కాలంలో నేర్చుకున్న దాని ద్వారా మన నడవడిక, విధులు నిర్వర్తించు విధానంలో మంచి మార్పు కనబడినపుడే ఆ శిక్షణ సఫలీకృతమవుతుందని కావున, ఈ శిక్షణ ద్వారా మెరుగైన వృత్తి నైపుణ్యంతో, క్రమశిక్షణతో, నీతినిజాయితీతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులు పరిరక్షించాలని, సమాజాభివృద్ధికై సెక్యూరిటీ సిబ్బంది అంతా పాటు పడాలని పేర్కొన్నారు. ట్రైనింగ్ అధికారి యం.డి జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ, వారం రోజుల శిక్షణా కాలంలో ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్‌లోని అన్ని అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే బోధించడం జరుగుతుంది అని, ఇందుకోసం మెయిల్ హాస్పిటల్, మైన్స్ రెస్క్యూ స్టేషన్ సిబ్బంది తెలంగాణ ప్రభుత్వ అగ్నిమాపక కేంద్ర సిబ్బంది సేవలను వినియోగించుకోవడం జరుగుతుందని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త సిలబస్ చేర్చి బోధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో కార్పోరేట్ జమేదార్లు, ఇన్ స్ట్రక్టర్లు, ట్రైనింగ్ సిబ్బంది అన్ని ఏరియాల నుండి వచ్చిన సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# పని భారంతో ఏఎన్ఎంల ప్రాణాలు తీయొద్దు

-తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల సంఘం గౌరవాధ్యక్షులు రామాంజనేయులు
-కలెక్టరేట్ ఎదుట ఏఎన్ఎంల ధర్నా






ప్రజాపక్షం/ ఖమ్మం : తెలంగాణ రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న ఏఎన్ఎంలపై పని భారాన్ని మోపి వారి ప్రాణాలను హరించవద్దని తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల సంఘం (ఏఐటియుసి) రాష్ట్ర గౌరవాధ్యక్షులు తోట రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏఐటియుసి రాష్ట్ర సమితి ఎన్‌సిడి తో పాటు ఆన్‌లైన్ అప్‌లను రద్దు చేసి పని భారాన్ని తగ్గించాలని ఇచ్చిన పిలుపులో భాగంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఫస్ట్ ఏఎన్ఎం, సెకండ్ ఏఎన్ఎం, అవుట్ సోర్సింగ్ ఏఎన్ఎం, కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో పేపర్‌లెస్ ప్రోగ్రామ్స్ అంటూ మొబైల్ అప్లికేషన్స్‌ను (యాప్స్) తీసుకువచ్చి ఉద్యోగులను నానా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. 32 రకాల మొబైల్ అప్లికేషన్స్ అప్‌లోడ్ చేయాలంటే సుమారు 16 గంటల సమయం పడుతుందన్నారు. ఒక వైపు ప్రజల ఆరోగ్యం గురించి సర్వేలు, స్క్రీనింగ్ చేస్తూనే మరో వైపు ఆన్‌లైన్‌లో పనులు చేయాలంటే ఏఎన్ఎంలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నాన్ కమినకబుల్ డిసిజెస్ (ఎన్‌సిడి) ప్రోగ్రాంలో 35 శాతం పాపులేషన్‌ను స్క్రీనింగ్ చేయాల్సిన బాధ్యత ఏఎన్ఎంలపై ఉందన్నారు. ఒక వ్యక్తికి స్క్రీనింగ్ చేయాలంటే 20 నుంచి 30 నిమిషాలు పడుతుందని ఆన్‌లైన్ చేయడానికి మరో 20 నిమిషాలు పడుతుందని దాదాపు ఒక గంట పాటు ఒక వ్యక్తికి సమయం వృథా అవుతుందన్నారు. 2017 2018 సంవత్సరంలో ఎన్‌సిడి ప్రోగ్రాంకు కావాల్సిన డేటా మొత్తాన్ని ఏఎన్ఎంలు అధికారులకు చేరవేశారని ప్రస్తుతం ఆ డేటా తమ వద్ద లేదంటూ మరల కొత్తగా స్క్రీనింగ్ చేయాలని అధికారులు ఇబ్బందులకు గురి చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. సెలవు పెట్టుకున్న, అనారోగ్యంగా ఉన్న ఆన్‌లైన్ పని తప్పనిసరిగా చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నారని దీనితో ఏఎన్ఎంలు పని ఒత్తిడికి గురై బ్రెయిన్ ట్యూమర్లు, బిపి, షుగర్‌లతో పాటు స్పాండిలైటిస్ వంటి వ్యాధులకు గురవుతున్నారన్నారు. ఆన్‌లైన్ కార్యక్రమాల్లో సాంకేతిక లోపంతో జాప్యం జరిగినా అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ఏఎన్ఎంలపై పని ఒత్తిడి తగ్గించడం, వేధింపులు మానకపోతే ఏఐటియుసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్, జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షులు రావి శివరామకృష్ణ, ఫస్ట్ ఏఎన్ఎం నాయకులు కృష్ణకుమారి, నాగమణి, సరోజ, విజయలక్ష్మి, సరస్వతి, సీత, ముంతాజ్, జ్యోతి, రెండవ ఏఎన్ఎం సంఘం జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, శైలజ, హేమ, సుగుణ, మంగమ్మ, భవాని, నిర్మల, శోభ, స్వాతిరెడ్డి, అబేదా, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్‌సి కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : కామన్ సర్వీస్ సెంటర్ (సిఎస్‌సి) కేంద్రాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. వి. వెంకటాయపాలెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిఎస్‌సి కేంద్రాన్ని సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు సేవలు అందించడంతో పాటు ప్రజలకు ఉపయోగపడేవిధంగా సిఎస్‌సి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్లు ఉష్యశ్రీ, ఉషారాణి, అనంతలక్ష్మి , డిజిఎం వసంతరావు, ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు సొసైటీ ఛైర్మన్ రావూరి సైదబాబు, వైస్ ఛైర్మన్ రావెళ్ల శ్రీనివాస్, ఏజిఎం కళ్యాణి, మేనేజర్ ఇందు, డైరెక్టర్లు, సొసైటీ కార్యదర్శి ఐతగాని తిరుపతిరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో రైతులందరికీ యూరియా పంపిణీ



ప్రజాపక్షం/ మధిరరూరల్ : రైతులందరికీ యూరియాను సకాలంలో అధికారులు పంపిణీ చేయనున్నట్లు రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని ఖమ్మంపాడు, దెందుకూరు సొసైటీలను ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సొసైటీలు తెలంగాణ, ఆంధ్రా సరిహద్దుల్లో ఉన్నందున యూరియాను తెలంగాణ రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు ఎవరైనా అక్రమంగా తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులందరూ క్యూ పద్ధతిని పాటించి సొసైటీ వారికి సహకరించాలన్నారు. సొసైటీ సిబ్బందిని ఎవరైనా ఇబ్బంది పెట్టిన వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని, అలాగే రైతులకు కుర్చీలు, మంచినీటి సదుపాయం కల్పించాలని తెలిపారు. రైతు ఆధార్‌కార్డు, పట్టాదార్ పాస్‌బుక్ జిరాక్స్ తీసుకుని యూరియా కట్టలను పంపిణీ చేయాలని సిఇఓ శ్రీనివాస్‌రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ సుష్మ, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# సుంకం రద్దును ఉపసంహరించుకోవాలి

-10న జరిగే రైతు సదస్సును జయప్రదం చేయండి : దొండపాటి



ప్రజాపక్షం/ రఘునాథపాలెం : దిగుమతుల సుంకాన్ని రద్దు చేసి మోడీ ప్రభుత్వం దేశ రైతాంగానికి ఉరి బిగిస్తుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మంజిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ తెలిపారు. దిగుమతి సుంకం రద్దును వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని వి. వెంకటాయపాలెం గ్రామంలో శ్రీరామినేని కృష్ణమోహన్ అధ్యక్షతన రైతు సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ మాట్లాడుతూ యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సంపూర్ణంగా యూరియాను అందించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం పెసలను కొనుగోలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ జాప్యం వల్ల పెసర రైతులు దళారుల చేతిలో మోసపోతున్నారన్నారు. దిగుమతి సుంకాన్ని రద్దు చేయడంతో దేశంలోని రైతులకు ఇబ్బందిగా మారిందన్నారు. వెంటనే దానిని ఉపసంహరించుకోవాలని కోరారు. ఈనెల 10న సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరిగే రైతు సదస్సును జయప్రదం చేయాలని రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు శాఖమూరి శ్రీనివాసరావు, దొడ్డల వెంగళరావు, బానోత్ సోమ్లా, శివరామకృష్ణ, బానోత్ రంగ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించాలని నిరసన



ప్రజాపక్షం/ బోనకల్ : బోనకల్ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని ఊటికుంట్ల గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు పాపినేని రామనర్సయ్య మాట్లాడుతూ గ్రామంలో వీధిలైట్లు లేక రాత్రి సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పారిశుద్ధ్యం లేక పిచ్చి మొక్కలు పెరిగి అవి దోమలకు ఆవాసంగా మారడంతో విషజ్వరాలు బారినపడుతున్నారని, పలు సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని గ్రామకార్యదర్శి బి.సతీష్‌కి అందచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు నోముల పుల్లయ్య, శాఖ కార్యదర్శి పాపినేని వెంకటరావు, కంచర్ల కృష్ణ, ఫణితి బాలరాజు, గుమ్మ శ్రీనివాసరావు, వెంకయ్య, పోలేటి సత్యం, సాదినేని ప్రసాద్, కుదురుపాక వెంకటేశ్వర్లు, పెద్దగోపాల్‌రావు, కంకణాల గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# మధుకి ఘన నివాళి

ప్రజాపక్షం/ బోనకల్ : ప్రముఖ ఐటిసి సిగరెట్ కంపెనీ డీలర్, బోనకల్ మండలం రావినూతల గ్రామానికి చెందిన చవట మధు అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బోనకల్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చెడె వెంకటేశ్వరరావు మధు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మధు మృదు స్వభావిఅని, సహాయం చేసే మనస్తత్వం ఉన్న మంచి వ్యక్తిని కోల్పోవటం బాధాకరమని అన్నారు. నివాళులర్పించిన వారిలో మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు గుర్రం పూర్ణచంద్రరావు, పల్లపోతుల వెంకటగోపాలరావు, గుర్రం వెంకటేశ్వరరావు, చెన్న సుధీర్, చెన్న సంపత్‌కుమార్, రంగా సత్యనారాయణ, పబ్బతి బ్రహ్మం, మిరియాల రవి, తెల్లాకుల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ అంటేనే మోసాలకు కేరాఫ్ అడ్రస్

- లింగాల కమల్‌రాజు



ప్రజాపక్షం/ మధిర : యువతను సంవత్సరానికి 2లక్షల ఉద్యోగాల పేరుతో మోసం చేసి కాంగ్రెస్ అంటేనే మోసాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ జెడ్పిచైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. సోమవారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో యువజన, విద్యార్థి సంఘ నాయకులు, మీడియా వారియర్స్‌తో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి పేరుతో యువతను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, బిఆర్ఎస్ పార్టీనే ఈ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని కమల్ రాజు అన్నారు. సోషల్‌మీడియా వారియర్స్, యూత్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రకారం జాబ్ క్యాలెండర్ ప్రతి నెల నోటిఫికేషన్లు విడుదల చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ప్రతి నిరుద్యోగికి నిరుద్యోగ భృతి ఇస్తామని, చదువుకుంటున్న యువతకు స్కూటీలు ఇస్తామనని మోసం చేసిందన్నారు. ఇప్పటికైనా నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధిర ఎఎంసి మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మండల రైతు సంఘం నాయకులు చావా వేణు, బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్‌రెడ్డి, వైవి.అప్పారావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, యూత్ అధ్యక్షులు కోన నరేందర్‌రెడ్డి, బొగ్గుల వీరారెడ్డి, బుర్రి బాబురావు, అయిలూరి ఉమామహేశ్వరరెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షులు సర్వేష దిల్లు, పరిశ శ్రీనివాసరావు, ఆళ్ల నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలతో సమావేశం



ప్రజాపక్షం/ రఘునాథపాలెం : ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. సోమవారం రఘునాథపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ అశోక్‌కుమార్ అధ్యక్షతన రాజకీయ పార్టీల నాయకులతో ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితా, పోలింగ్ బూత్‌లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ రఘునాథపాలెం మండలంలో 13 ఎంపిటిసి స్థానాలకు గాను 81 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పోలింగ్ బూత్‌లు, ఓటరు జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలన్నారు. తుది జాబితాను ఈనెల 10న ప్రదర్శిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ శ్రీనివాసరెడ్డి, వివిధ పార్టీల నాయకులు గుత్తా రవి, రెంట్యాల ప్రసాద్, మాధంశెట్టి హరిప్రసాద్, నవీన్‌రెడ్డి, నున్నా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

### - ఐటిడిఏ పిఓ రాహుల్



**ప్రజాపక్షం/భద్రాచలం :** వివిధ సమస్యలపై గిరిజన దర్బారుకు వచ్చే గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయా యూనిట్ల అధికారులు కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. సోమవారం నిర్వహించిన గిరిజన దర్బారుకు హాజరైన ఆయన పలు ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి విన్నపాలు స్వీకరించారు. వాటిని పరిశీలించిన పిఓ ఆయా యూనిట్ల అధికారులకు బట్వాడా చేశారు. అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని, పరిష్కారానికి నోచుకోని వాటిపై సమగ్ర నివేదికలు అందించాలన్నారు. వచ్చిన ప్రతి అర్జీని ప్రత్యేక రిజిష్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ జనరల్ డేవిడ్ రాజ్, ఏడిఎం హెచ్ సైదులు, ఏఓ సున్నం రాంబాబు, ఎస్ఓ ఉదయ్ భాస్కర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన రైతుల భూ సమస్యల పరిష్కారానికి కృషి

### - సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఏజెన్సీ ఏరియాలోని గిరిజన రైతుల భూమి సమస్యలు పరిష్కారానికి కృషి చేయనున్నట్లు సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట అన్నారు. సోమవారం గిరిజనుల సౌకర్యార్థం సబ్ కలెక్టరేట్ చాంబర్లో నిర్వహించిన ప్రజావాణిలో పలు ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల రైతుల నుండి విన్నపాలు స్వీకరించారు. అన్ని రెవెన్యూ కార్యాలయాల్లో ప్రజావాణి నడుస్తుందని, ఆయా ప్రాంతాల రైతులు వారి దరఖాస్తులు అందజేసుకోవచ్చని చెప్పారు. న్యాయపరమైన వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఏఓ రాజేంద్రనాధ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్సిడి ప్రోగ్రాంలో ఆన్లైన్ నుండి ఏఎన్ఎంలను తొలగించాలి



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** ఎన్సిడి ప్రోగ్రాంలో ఆన్లైన్ల నుండి ఏఎన్ఎంలను తొలగించాలని కోరుతూ చంద్రుగొండ ప్రాథమిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంకు చెందిన ఏఎన్ఎంలు ప్రభుత్వ వైద్యాధికారి వెంకట ప్రసాద్‌కు మెమోరాండం అందజేశారు. ఏఎన్ఎంల ద్వారా స్క్రీనింగ్ టెస్టలతో పాటు ఆన్లైన్‌లో రిపోర్టులు తయారు చేయు పనుల ద్వారా తమపై ఒత్తిడి పెరిగిందని వాటి నుండి మమ్ములను తొలగించాలని ఏఎన్ఎంలు రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేయడానికి చంద్రుగొండ మండలం నుండి తరలి వెళ్లారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పని ఒత్తిడి వలన రోజుకు 10 నుండి 12 గంటలకు పని చేయాల్సి రావడంతో తమకు బిపి షుగర్ తదితర వ్యాధులకు గురవుతున్నామని వీటిన్నిటికీ దృష్టిలో ఉంచుకొని ఎన్సిడి ప్రోగ్రాం నుండి తమను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎంలు శ్రీదేవి, పుల్లమ్మ, రాధా, సుజాత, సక్కుబాయి, లక్ష్మీ దేవి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటు

### -అఖిలపక్ష సమావేశంలో ఏకగ్రీవంగా అమోదం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండల ప్రాదేశిక నియోజకవర్గాలు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటర్ల తుది ముసాయిదా జాబితా పై సోమవారం మండల పరిషత్ కార్యాలయం లో నిర్వహించిన అఖిల పక్షం సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ యం.యర్రయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పలు అంశాల పై సమీక్షించారు. మండలం లోని 18 ఎంపీటీసీల పరిధిలో 49,533 ఓట్లు ఉన్నట్లు అధికారికంగా ప్రకటించారు. గతంలో 18 ఎంపీటీసీ పరిధిలో 94 పోలింగ్ కేంద్రాల ఉండగా... ఈ ఎన్నికలలో సదాశివాపురంలో నూతనంగా పోలింగ్ కేంద్రం ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. మండలం లో మొత్తం 95 పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు వున్నం బ్రహ్మయ్య, కె.వీ.రెడ్డి, పాగర్తి సుధాకర్, అంజిని, బచ్చలకూరి నాగరాజు, మాదాసు శ్రీనివాసరావు, ఆరెకట్ల కొండలరావు, వంగవీటి నాగేశ్వరరావు, కడియాల నరేష్, షేక్ హుస్సేన్, మల్లయ్య, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరులోని ఎంపీడీవో కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జడ్పిటిసిల వారీగా ఓటరు జాబితా పోలింగ్ కేంద్రాల జాబితా తయారు చేయాలని ఆదేశాలు చేయడంతో దీంతో మండల స్థాయి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ తరపున మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజాదేవి, బిఆర్ఎస్ పాలెపు రామారావు , టిడిపి మండల పార్టీ నాయకులు కాకర్ల రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతగల కమ్యూనిస్టు బక్కిరెడ్డి

### సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్




**ప్రజాపక్షం/చింతకాని :** పార్టీ ఇచ్చిన పిలుపు తూచా తప్పకుండా అమలు చేసే అవులూరి బక్కిరెడ్డి నిబ్బద్ధత గల కమ్యునిస్టు అని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్‌అన్నారు.కోమట్లగూడెం గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు అవులూరి బక్కిరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా బక్కిరెడ్డి స్మాకరక స్థూపంకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా దండి మాట్లాడుతూ కోమట్లగూడెం ఆభివృద్ధిలో బక్కిరెడ్డి పాత్ర ఎనలేనిదన్నారు. నిత్యం ప్రజాసమస్యలే ఎజెండాగా పనిచేసేవాడన్నారు. పార్టీ కార్యకర్తలు ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే వారిని వెంటబెట్టుకుని నాయకుల వద్దకు తీసుకువచ్చి వారి సమస్యలు పరిష్కరించేవాడన్నారు.బతికినంత కాలం ఎర్రజెండాని ఎత్తుకొని పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేశాడన్నారు. ఈ ప్రాంతంలో కమునిస్టు ఉద్యమం బలపడటానికి బక్కిరెడ్డి పాత్ర ఎనలేనిదన్నారు.మాజీ సర్పంచ్ వేమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి చురుగ్గా తీసుకెళ్ళేవాడన్నారు.పార్టీ గ్రామశాఖ కార్యదర్శిగా,మండలకార్యవర్గ సభ్యులుగా పార్టీ ఎదుగుదలకు చేసిన కృషి మరువలేనిదన్నారు. బక్కిరెడ్డి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జుమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, పావులూరి మల్లిఖార్జునరావు, మండల కార్యదర్శి దూసరి గోపాలరావు , సహాయ కార్యర్శులు అబ్బూరి మహేష్, మార్గం శ్రీను, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దొబ్బల వెంగళరావు, పదిమల వెంకటనర్సయ్య, జిల్లా సమితి సభ్యులు రాసాల మోహన్‌రావు, వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి సింగారపు సత్యనారాయణ, మండల అధ్యక్షుడు వేముల జానకిరాములు, నాగిలిగొండ , కోమట్లగూడెం, నేరడ శాఖ కార్యదర్శులు చాట్ల రమేష్, రామిరెడ్డి, షేక్ దస్తగిరి నాయకులు సీతారామిరెడ్డి, కృష్ణారెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి



**ప్రజాపక్షం/ఏన్కూరు :** రైతులు పండించిన పత్తి పంటకు జాతీయ రైతుల కమిషన్ ఎంఎస్ స్వామినాథన్ కమిషన సిఫార్సు పలు చేసి ప్రత్తి క్వింటాలకు 10,075 రూపాయలు మద్దతు ధర కల్పించాలని సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అమరనేని వీరభద్రమ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం ఏన్కూర్ మండల రైతు సంఘం సమావేశం మేద భూషయ్య అధ్యక్షుతన జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిగుమతులు సుంకాన్ని తొలగించడం వల్ల భారతదేశ అంతట 60 లక్షల పత్తి రైతు కుటుంబాల జీవన ఉపాధి మరింత దెబ్బతింటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేందుకు రైతులపై కక్ష సాధింపు చర్యలను కొనసాగిస్తూ రైతులను ఆందోళన గురిచేస్తుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతను బిజెపి ప్రభుత్వమే కారణమని వారి పేర్కొన్నారు. అకాల వర్షాలకు తుఫానులకు నష్టమైన పంటలకు నష్టపరిహారం అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని వారు ఆరోపించారు. రైతుల వరి ధాన్యాన్ని కి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న బోనస్ ఇంతవరకు ఇవ్వపోవడం దురదృష్టకరమని వారు అన్నారు. పండిన పెసలు ప్రభుత్వం మార్కెఫేడ్ ద్వారా కొనుగోలు చేయడానికి నిర్లక్ష్యం చేయటం సరైన కాదని వెంటనే మార్క్ ఫేడ్ ద్వారా పెసర పంటను కొనుగోలు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పంటల భీమా పథకం లేకపోవడం వల్ల రైతులు తమ పంటలు కోల్పోయి ఆర్థికంగా అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పంటల బీమా పథకాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వారు విజ్ఞప్తి చేశారు. రైతులు ఐక్యంగా తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు మధినేని వెంకటేశ్వరావు, రాయల నరసింహా రావు, శాజి రావు, రమేశ్, రామకృష్ణ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి పాలసీలపై జిఎస్టి తొలగింపు



### -ఏఓఐ ఆధ్వర్యంలో గల్లీ నుండి ఢిల్లీ దాకా చేసిన పోరాటాల ఫలితం

### -పాల్గొన్న ప్రతి ఒక్క ఎల్ఐసి ఏజెంట్‌కు ధన్యవాదములు

**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ఎల్ఐసి ఏఓఐ పోరాటాల ఫలితంగా ఎల్ఐసి పాలసీలపై జిఎస్టి తగ్గించాలని నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకుందని సెంట్రల్ కమిటీ మెంబర్ జివిఎస్ఆర్‌కె చారి అన్నారు. సోమవారం ఎల్ఐసి ఏఓఐ భద్రాచలం బ్రాంచ్ నందు ఆఫీస్ సిబ్బందికి ఏజెంట్ మిత్రులకు ఎల్ఐసి పాలసీదారులకు స్వీట్లు పంచుతూ సంబురాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 నుండి ఎల్ఐసి పాలసీల ప్రీమియంలపై అమలు అవుతున్న ఈ జీఎస్టీనీ తగ్గించాలని దేశ వ్యాప్తంగా బ్రాంచ్, డివిజన్, జోనల్, సెంట్రల్ ఆఫీసు, పార్లమెంట్ ధర్నాలు ఎల్ఐసి ఏఓఐ చేసిన పోరాటాల ఫలితమే ఈ జీఎస్టీ తగ్గింపు కారణమని అన్నారు. అనంతరం బ్రాంచ్ అధ్యక్షులు యు హరవింద బాబు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు పేద, మధ్య తరగతి, చిన్న పాలసీదారులకు ఉపశమనం కలుగుతుందన్నారు. ఈ జీఎస్టీ తగ్గింపు సెప్టెంబర్ 22వ తారీఖు నుండి వర్తిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బండారు శరత్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ పి సుధాకర్‌రెడ్డి, కోశాధికారి బండారి లక్ష్మీనారాయణ, నాయకులు కే రమేష్, ఆర్‌ఓబిఎం కృష్ణ, పిఎల్ఎన్ శేష్ కుమార్, బి సురేష్, కే శివకుమార్, సిహెచ్ సుబ్బారావు, టీ మధుకర్, ఆర్ రఘోత్తమ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## చలో ప్రజాభవన్‌కు భారీగా తరలిరండి

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 12న జరగనున్న చలో ప్రజా భవన్ కార్యక్రమానికి కార్మికులు , కార్మిక సంఘాల నేతలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు ప్రగతిశీల సింగరేణి కాంట్రక్ట్ వర్కర్స్ యూనియన్ (పి యస్ సి డబ్ల్యూ యు) కొత్తగూడెం రిజియన్ అధ్యక్షులు అమర్లపూడి శరత్. సోమవారం పట్టణంలోని జేవిఆర్ ఓసిలో ఈనెల 12న జరగనున్న చలో ప్రజాభవన్ కరపత్రాలతో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో రవి, నాగార్జున, నరసింహారావు, పెద్దిరాజు, కళావతి, భారతమ్మ, కృష్ణవేణి, శిరీష, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.




## నిజాయితీ గల నాయకుడిని కోల్పోయాం

### -రోకటి సురేష్‌కు నివాళులర్పించిన కూనంనేని



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** పాపకొల్లు మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రోకటి సురేష్ మరణం పట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. వారు అంతిమ యాత్రలో ఆయన పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపకొల్లు అభివృద్ధి కోసం ఆయన కృషి చేశాడని, పేద ప్రజల పక్షాన నిలబడే నిబద్ధత నిజాయితీ కలిగిన నాయకుడిని కోల్పోయామని వారి కుటుంబంతో నాకు అనుబంధం ఉందని, ఆయన మరణం పట్ల సిపిఐ పక్షాన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. వారి వెంట వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్, తదితర నాయకులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.



### సురేష్ మరణం బాధాకరం : సాబీర్ పాషా

పాపకొల్లు మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రోకటి సురేష్ మరణం బాధాకరమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. సోమవారం సురేష్ భౌతికగాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనునిత్యం పేదల పక్షాన ఉండే ప్రజా ఆదరణ పొందిన రోకటి సురేష్ మరణం ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటని వారి కుటుంబానికి సిపిఐ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా, సిపిఐ నాయకులు ఎల్లంకి మధు, యాస రోశయ్య, సిరిపురపు వెంకటేశ్వర్లు, గుడిమెట్ల సీతయ్య, ఊడల సుధా, అప్పికట్ల ప్రసాద్ వెంకటప్పయ్య, పాలెపు ప్రభాకర్, నివాళులర్పించారు.

## ఉంటే భూమిలో..లేకుంటే జైలులో...

### - పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి : సాబీర్ పాషా

**ప్రజాపక్షం/పాల్వంచ :** కొత్త పోడును నరికేది లేదని పాత భూములను వదిలిపెట్టే సమస్య లేదని ఉంటే భూమిలో లేదంటే జైలులో ఉంటామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు ) ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు రైతాంగ సమస్యలను పరిష్కరించాలంటూ ఆందోళన, ధర్నా నిర్వహించారు. ముందుగా నవభారత్ వెంటేశ్వరస్వామి దేవస్థానం దగ్గర నుండి వందలాది మంది రైతులు ర్యాలీగా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కరించాలంటూ, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వితంతు, వృద్దాప్య పింఛన్‌లను పెంచాలని, మిగిలిపోయిన రైతులకు రైతు భరోసా ఇవ్వాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రజా నాట్య మండల కళాకారులు పాటలను పాడి రైతులను ఉత్తేజ పరిచారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు అధ్యక్షతన జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలంటూ సిపిఐ ఆధ్వర్యంలో సాగిన పోరాట ఫలితంగానే పోడు రైతులకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఇది ఎవరి దయాదాక్షిణ్యాలతో ఇచ్చింది కాదని పునరుద్ఘాటించారు. కేవలం భారత కమ్యూనిస్టు పార్టీ చేసిన పోరాట ఫలితమేనని అన్నారు. పోడు రైతులకు, అశ్వారావుపేట గుడిసె వాసులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేసు ఎల్లయ్యలు మాట్లాడుతూ పేద గిరిజన, గిరిజనేతరులు సాగు చేసుకొంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు.పోడు రైతులపై అటవీ అధికారుల దాడులను వెంటనే నిలిపివేయాలని, పూత, కాత దశకు వచ్చిన పత్తి పంటను ధ్వంసం చేస్తున్న అటవీ అధికారులపై చర్యలు తీసుకొని పంట నష్టం చెల్లించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన వృద్యాప్య, వితంతు, ఒంటరి మహిళలకు 4000/లు వికలాంగులకు 6000/లు పించన్‌లు మంజూరు చేయాలన్నారు. మహిళలకు 2500/లు అర్హులైన పేదలకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12000/లు, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 100 నుండి 200 రోజులకు పెంచాలంటూ, రోజుకు కనీస వేతనం 700 చెల్లించాలన్నారు. 55 సంవత్సరాలు నిండిన పేద రైతులకు, వ్యవసాయ కార్మికులకు నెలకు 6000/ల పెన్షన్ ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పనిప్రదేశంలో చనిపోయిన వారికి, అప్పుల భారంతో ఆత్మహత్యలు చేసుకొన్న రైతులకు 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఉవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజా నాట్యమండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ ఏఓ రామక్రిష్ణకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.




## వినాయక నిమజ్జనంలో వీరన్న సేవలు భేష్

### అన్ని తానై చూసుకున్న శానిటేషన్ అధికారి

**ప్రజాపక్షం/వైరా:** వైరాలో సోమవారం నల్ల చెరువు వద్ద జరిగిన వినాయక నిమజ్జనం కార్యక్రమంలో అన్ని తానై చూసుకున్న వైరా మున్సిపాలిటీ శానిటేషన్ అధికారి వీరన్నకు పలువురు అభినందనలు తెలుపుతున్నారు. ప్రతి సంవత్సరం వైరా నల్ల చెరువు వద్ద నిమజ్జనం ఏర్పాట్లను మున్సిపాల్ శాఖ చేస్తూ ఉంది. ఈ సంవత్సరం కూడా మున్సిపాల్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఏర్పాట్లలో నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేపించాడు. శానిటేషన్ అధికారి వీరన్న అధికారులు చెప్పిన ప్రతి మాటను ఆదేశాలను తన విధి నిర్వహణలో చూపించాడని చెప్పవచ్చును. మున్సిపాల్ కమీషనర్‌కు ఫివర్ రావడంతో ఎక్కువ సమయం ఉండలేకపోయాడు. ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వీరన్న అందరితో మమేకమై చిన్న పెద్ద అనే తేదా లేకుండా మున్సిపాల్ పారిశుద్ధ్య కార్మికులతో ఇతర సిబ్బందితో సూచనలు సలహాలు ఇచ్చుకుంటూ పోలీస్ రెవిన్యూ మత్స్యశాఖ ఇరిగేషన్ శాఖ అధికారులు సలహాలు తీసుకుంటూ వైద్యశిబిరం ఏర్పాటు చేయించి తనదైన శైలిలో ప్రశాంత వాతావరణంలో భక్తులకు ఇబ్బంది కలగకుడా ఏర్పాటు చేయడంలో వీరన్నను పలువురు అధికారులు కూడా అభినందించారు. కాని కనిపించాల్సిన కొంతమంది ముఖ్యమైన మున్సిపాల్ అధికారులు ఆ ప్రాంతంలో కనిపించలేదు. అధికారులకే బాధ్యత ఎక్కువ అలాంటి అధికారులు బాధ్యతారాహితంగా ఉంటే ఎలా ఒక్కసారి ఆలోచించుకోండి. ఏది ఏమైనా వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించిన వీరన్న విధి నిర్వహణ భేష్ అని చెప్పవచ్చు.



## పేరెంట్ల కుమార్‌రెడ్డి అదృశ్యం




**ప్రజాపక్షం/బూర్గంపాడు:** సారపాక గ్రామానికి చెందిన పేరెంట్ల కుమార్ రెడ్డి తండ్రి పేరు పరదేశిరెడ్డి(లేటు) గత పది సంవత్సరాల నుండి కనబడటం లేదని తల్లి నాగమణి సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్‌లో విలేకరుల ముందు తెలిపారు. తన కొడుకు సారపాక ఐటిసిలోని గాయత్రి కాంట్రాక్ట్ వద్ద డ్రైవర్‌గా పని చేస్తూ ఉండేవాడని పది సంవత్సరాల క్రితమే నా కొడుకు అదృశ్యమయ్యాడని వాపోయారు. ఇప్పటి వరకు వెతుకుతూనే ఉన్నామని, తన కొడుకు ఆచూకీ తెలియలేదని ఈ ప్రతికా ప్రకటన ద్వారా ఆయన తన కొడుకు ఆ చూకీ లభిస్తుందని ఆశపడుతున్నానని తెలిపారు. కొంత కాలం క్రితం తన భర్త పరదేశిరెడ్డి చనిపోయిన సమయంలోనూ వెతికిన తన కొడుకు రాలేదని ఆ సమయంలో తన కూతురు సంతోష్ లక్ష్మి తల కొరివి పెట్టిందని వాపోయారు. తన కొడుకు ఆ చూకీ కొరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. తన కొడుకు వివరాలు తెలిస్తే 7032541952కు సమాచారం అందించాలని కోరారు.

## కాంగ్రెస్ నాయకుడు రోకటి సురేష్ హఠాన్మరణం



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండల పరిధిలోని పాపకొల్లు గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు రోకటి సురేష్(58)కొత్తగూడెం గాయత్రి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి గుండెపోటుతో హఠాత్ మరణం చెందడంతో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. కాగా రోకటి సురేష్ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలతో ఆత్మీయంగా ఉంటూ, చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు సుపరిచితుడుగా, సేవా గుణాలు కలిగిన వ్యక్తిగా మంచి పేరును పొందారు. సుదీర్ఘంగా రాజకీయాల్లో చురుకైన వ్యక్తిగా పాల్గొంటూ హఠాత్ మరణం చెందడంతో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సంతాపం వ్యక్తం చేసింది. వైరా ఎంఎల్ఏ రాందాస్ నాయక్ రోకటి సురేష్ మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుల్ని కోల్పోవడం బాధాకరమని ఈసందర్భంలో వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నట్లు చెప్పారు.



## ఉత్తమ అవార్డు గ్రహీత రియాజ్‌కు సన్మానం



**ప్రజాపక్షం/కారేపల్లి:** కారేపల్లి పోస్ట్‌మాన్ మహమ్మద్ రియాజ్ తన సేవలకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డిపార్ట్మెంట్ ఆఫ్ పోస్ట్ ఖమ్మం ఈస్ట్ సబ్ డివిజన్ వారి ఆధ్వర్యంలో పిఎల్ఐ, ఆర్‌పిఎల్ఐ ఖమ్మం డివిజన్ డిస్టిక్ ఫస్ట్ ర్యాంక్ అవార్డు సాధించడంతో అవార్డు గ్రహీతకు సోమవారం అంబేద్కర్ సంఘం, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ సింగరేణి గ్రామంలో పోస్ట్‌మాన్ రియాజ్ ఉద్యోగరీత్యా తన సేవలు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ గ్రామంలో ప్రతి ఒక్కరితో స్నేహపూర్వకంగా సంబంధాలతో కలిగి ఉంటూ, అవార్డు దక్కడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ రాష్ట్ర కార్యదర్శి అదేర్ల రాములు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆదేర్ల అంజయ్య, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు కాంపాటి రవి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎలగాడి ఉపేందర్, ఆదేర్ల రాములు, గౌడ సంఘ నాయకులు బూరెల వెంకన్న, తాళ్లూరి కోటేశ్వరరావు, తనకం నవీన్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరా చేయాలి



**ప్రజాపక్షం/కారేపల్లి:** రైతులకు అవసరమైన యూరియా సరఫరా చేయాలని, వరదలకు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం ఖమ్మం డివిజన్ కార్యదర్శి గుగులోత్ తేజ నాయక్ అన్నారు. సోమవారం ఆ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సింగరేణి మండలంలో తహసీల్ధార్‌కి వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతాంగానికి అవసరమైన యూరియాను సరఫరా చేయడంలో విఫలమైందన్నారు. నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు వడ్డే వెంకటేశ్వర్లు, పుల్లకాని సత్తిరెడ్డి, రావుల నాగేశ్వరరావు, తాటి పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడ్డ వాహనాల వేలం

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** వివిధ కేసుల్లో పట్టుబడ్డ ఆరు వాహనాలకు ఈనెల 10వ తేదిన జిల్లాలోని పాల్వంచ ఎక్సైజ్ స్టేషన్‌లో వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనర్ జనార్ధన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బజాజ్ ఆటో, హీరో హోండా ప్యాషన్ ప్రో, హోండా షైన్ సిపి 125, స్ప్లెండర్ ప్లస్, కేటిఎం బైక్ ఉన్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొన దలచిన వారు ఇఎండి దరావత్తు సొమ్ములు డిపాజిట్ చేసి రశీదు తీసుకోవాలని, ఈ బహిరంగ వేలం ఈ నెల 10వ తేది 11 గం.లకు జరుగుతుందన్నారు.

# లాభసాటి పంటలు సాగు చేయాలి



**-చదువుతోనే అభివృద్ధి**
**-నిర్మాణ పనులు పది కాలాలు మన్నాలి**
**-వివి పాలెంలో అభివృద్ధి పనులకు మంత్రి తుమ్మల శంకుస్థాపన**




**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** లాభసాటి పంటలు సాగు చేస్తూ రైతులు అధిక ఆదాయాన్ని సంపాదించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం రఘునాథపాలెం మండల పరిధిలోని వి.వెంకటాయపాలెం గ్రామంలో అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజతో కలిసి పలు అభివృద్ధి పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. మూడు కోట్ల రూపాయలతో నిర్మించనున్న బిసి బాలుర వసతి గృహ నిర్మాణ పనులకు, రూ. 30 లక్షలతో నిర్మించనున్న పశు వైద్యశాల భవనం, ప్రహరీ గోడ నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈసందర్బంగా మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు వరి కాకుండా ఆయిల్ పాం, వక్క, జాజి, జాజిపత్రి వంటి లాభదాయ పంటలు సాగు చేసి అధిక ఆదాయాన్ని పొందాలన్నారు. పిల్లలను బాగా చదివించాలని చదువుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గతంలో ఎన్‌టిఆర్ హయాంలో ఖమ్మంజిల్లాలో 15 ఎత్తిపోతల పథకాలు చేపట్టామన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద ఉన్న ప్రాంతాలు ఆరుతడి పంటలు సాగు చేయాలన్నారు. అభివృద్ధి పనులు శాశ్వతంగా పది కాలాల పాటు మన్నేలా నాణ్యత లోపం తలెత్తకుండా నిర్మించాలన్నారు. కార్పొరేట్ సంస్థలకు దీటుగా వసతి గృహాని నిర్మించి పిల్లలకు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామంలోని అర్హులైన వారికి ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు ఇరిగేషన్ శాఖతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వి. వెంకటాయపాలెంకు ఉన్న చరిత్రను మరింత ముందుకు తీసుకుపోయేలా అభివృద్ధి పనులను చేపడతామన్నారు. అదనపు కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ఇబ్బందులను సానుకూల ధృక్పథంతో పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా విద్యా సంస్థలు ఉన్న జిల్లాలో మన ఖమ్మం జిల్లా రెండవ స్థానంలో ఉందన్నారు. బిసి హాస్టల్ నిర్మాణం నాణ్యతతో పూర్తి చేయాలని ప్రస్తుతం 170 మంది విద్యార్థులు వివిపాలెం స్కూల్‌లో చదువుతున్నారని రాబోయే విద్యా సంవత్సరంలో ఆ సంఖ్య 300లకు చేరేలా కృషి చేయాలన్నారు. పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో సన్యాసయ్య, ఆర్అండ్‌బి ఎస్ఈ యాకూబ్, జిల్లా బిసి సంక్షేమ అధికారి జ్యోతి, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డాక్టర్ పురందర్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎంపిడివో అశోక్‌కుమార్, తహసీల్దార్ శ్వేత, ఆత్మ ఛైర్మన్ దిరిశాల చిన్నవెంకటేశ్వర్లు, సొసైటీ ఛైర్మన్లు రావూరి సైదబాబు, తాతా రఘురాం, వైస్ ఛైర్మన్ రావెళ్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కాపా ఆదినారాయణ, కాంగ్రెస్ మండల కన్వీనర్ వాంకుడోత్ దీప్లానాయక్, గ్రామశాఖ అధ్యక్షులు బానోత్ కిషోర్ నాయక్, కిలారు వెంకటరమణ, కుతుంబాక సీతారాం, కుతుంబాక రాము, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సదస్సును జయప్రదం చేయండి




**-రైతు సంఘం జిల్లా కార్యదర్శి గోవిందరావు**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 10న ఖమ్మంలో రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రైతు సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు కోరారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. రైతు సంఘం 14, 15 డివిజన్ల సమావేశం సోమవారం కొత్తగూడెంలోని సిపిఐ కార్యాలయంలో జరిగింది. పగడాల మల్లేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోవిందరావు మాట్లాడుతూ ట్రంప్‌కు దాసోహమన్న మోడీ పత్తిపై దిగుమతి సుంకాన్ని రద్దు చేశారని గతంలో 11 శాతం దిగుమతి సుంకం ఉండేదని దానిని రద్దు చేశారని ఆయన తెలిపారు. సుంకం రద్దుతో దేశంలో రైతులు ఉత్పత్తి చేసిన పత్తికి ధర ఉండదని దీనితో రైతులు నష్టపోవాల్సి వస్తుందన్నారు. రైతాంగ సమస్యలపై చర్చించి పోరాట కార్యాచరణ రూపొందించుకునేందుకు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 10న జరిగే రైతు సదస్సుకు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె జానిమియా, నాయకులు బొమ్మిశెట్టి రామనాథం, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, ముద్రబోయిన అప్పారావు, పర్వత పుల్లయ్య, కాంపాటి పుల్లయ్య, చింతకాయల లక్ష్మి నారాయణ, బుడిగె వెంకన్న, పొట్ట ప్రసాద్, కాంపాటి తిరపయ్య, భూమా రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు. అధ్యక్షులుగా పర్వత పుల్లయ్య, కార్యదర్శిగా చింతకాయల లక్ష్మి నారాయణ లతో పాటు 15 మందితో కమిటీని ఎన్నుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టేందుకు ప్రజలు సిద్ధం

**శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**




**ప్రజాపక్షం/పినపాకః** మండల పరిధిలోని జానంపేట గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో అమలు చేయని అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అమలు చేస్తుందని అన్నారు. నియోజకవర్గానికి కోట్ల రూపాయలు నిధులు మంజూరై ఉన్నాయని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. గత అనేక సంవత్సరాలుగా రేషన్ కార్డు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు పథకం నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. హైదరాబాద్ ఫామ్ హౌస్ సాక్షిగా అమ్ముడుపోయేందుకు సిద్ధమైన వారికి నియోజకవర్గ ప్రజలు సరైన బుద్ధి చెప్పారని అన్నారు.ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ రానున్న ఎన్నికల్లో తప్ప టిఆర్ఎస్ పార్టీ జెండా భవిష్యత్తులో కనిపించే పరిస్థితి ఉండదన్నారు. ఇప్పటికే కలవకుంట్ల కుటుంబంలో అనేక చీలికలు వచ్చి రోడ్డు పాలు అవుతున్న క్రమంలో ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామనాథం మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి మాజీ ఎంపీటీసీ హరీష్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మి రెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, కోర్స ఆనంద్ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఆందోళనకు సిపిఐ మద్దతు



**ప్రజాపక్షం/ ఖమ్మం :** దివ్యాంగుల ఆందోళనకు సిపిఐ పూర్తి మద్దతు ప్రకటించింది. సోమవారం దివ్యాంగ హక్కుల పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట జరిగిన ఆందోళనకు సిపిఐ నాయకులు సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆందోళన వద్దకు చేరుకుని న్యాయమైన దివ్యాంగుల డిమాండ్స్‌ను పరిష్కరించాలన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు పింఛన్‌ను ఆరువేలకు పెంచాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో దివ్యాంగులు చేసే పోరాటాలకు సిపిఐ అండగా నిలుస్తుందన్నారు.

## రైతు సదస్సుకు తరలి రండి

**-రైతు సంఘాల విజ్ఞప్తి**




**ప్రజాపక్షం/ ఖమ్మం :** భారతదేశ వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టేవిధంగా మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలను నిరసిస్తూ ఈనెల 10న సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరిగే రైతు సదస్సుకు రైతులు తరలి రావాలని రైతు సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. రైతు సంఘాల సంయుక్త సమావేశం సోమవారం స్థానిక రామనర్సయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగింది. ఈ సదస్సుకు సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు బాగం హేమంతరావు, పర్స పద్మ, పోతినేని సుదర్శన్, కెచ్చల రంగయ్య, కోటేశ్వరరావు తదితరులు హాజరవుతారని వారు తెలిపారు. రైతు సంఘాల సమావేశంలో రైతు సంఘాల జిల్లా నాయకులు దొండపాటి రమేష్, మరీదు నాగేశ్వరరావు, మాదినేని రమేష్, కోలేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషణకు ఐదేళ్లు జైలు

**ప్రజాపక్షం/ ఖమ్మం లీగల్ :** కొణిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామానికి చెందిన నిందితుడు బచ్చు హుస్సేన్‌కు కులం పేరుతో దూషించిన కేసులో ఐదేండ్ల జైలు శిక్షతో పాటు రూ. 9,500 జరిమానా విధిస్తూ ఖమ్మం ఎస్సి, ఎస్టి కోర్టు జిల్లా న్యాయాధికారి రాంప్రసాద్ సోమవారం తీర్పునిచ్చారు. ఫిర్యాది కథనం ప్రకారం... ఫిర్యాది ఖమ్మం నుంచి నిందితుని ఆటోలో తమ గ్రామానికి వచ్చింది. ఆటో దిగి ఇంటికి వెళ్లి మరల ఆటోలో తన సామాన్లు మరిచిపోయిందని నిందితున్ని అడుగగా కులం పేరుతో దూషించాడని 2019 జనవరి 23న కొణిజర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. నిందితునిపై కేసు నమోదు చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేయగా అట్టి కేసును విచారించిన న్యాయాధికారి నిందితునిపై నేరం రుజువు కావడంతో పైవిధంగా తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ కృష్ణమోహన్ వాదనలు వినిపించారు.

## సన్‌రైజ్ పెండ్లి కానుక




**ప్రజాపక్షం/ ఖమ్మం :** సన్‌రైజ్ సంస్థ చేపడుతున్న వివిధ సామాజిక కార్యక్రమాల్లో భాగంగా సోమవారం పెండ్లి కానుక అందజేసింది. వల్లాపురం గ్రామంలో మోదుగు చిన్నవెంకటి, వెంకటమ్మల కుమార్తె బిందుకు సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి పెండ్లి కానుకను తల్లాడ ఎంపిడివో ఏనుగు సురేష్‌బాబు చేతుల మీదుగా అందించింది. ఈ సందర్బంగా ఏనుగు సురేష్‌బాబు మాట్లాడుతూ సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ప్రతి కార్యక్రమం ఖర్చుతో కూడుకున్న పరిస్థితుల్లో ఆర్థిక చేయూతనివ్వడం అభినందనీయమన్నారు. సేవా భావంతో చేపట్టే పనులు మరింత విస్తృత పర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్‌బాబు, సంస్థ బాధ్యులు మాలతి దాస్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం.. ఆయుష్షును పెంచుకుందాం

**కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్**



**ప్రజాపక్షం/సత్తుపల్లిః** మొక్కలు నాటి ఆయుష్షను పెంచుకుందామని పిలుపునిచ్చారు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయకుమార్. పట్టణంలోని గాంధీనగర్ రోడ్డు నెం 12లో సత్తుపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయకుమార్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు విధిగా మొక్కలు నాటాలన్నారు. భావితరాల మనుగడకు మొక్కలను నాటి పెంచాల్సిన అవసరం ఉన్నదని, పచ్చదనం పెంపొందించడంలో ప్రజలందరూ భాగస్వా ములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, కమల్ పాషా, పింగుల సామ్యూల్, ఐ శ్రీను, నాగుల్ మీరా, సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ నర్సింహా,అటవీ శాఖ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏటీసీ ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**ప్రజాపక్షం/మణుగూరు:** ప్రభుత్వం కల్పించే అవకాశాలను యువత అందిపుచ్చుకొని తమ భవిష్యత్తును బలోపేతం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ మణుగూరు ప్రభుత్వ ఐటిఐ కళాశాల, ఏటీసీ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీసీ భవన సముదాయాన్ని పరిశీలించారు. ఐటిఐ లను ఆధునీకరించే క్రమంలో ఏటీసీలను ఏర్పాటు చేశామని, వీటిలో శిక్షణ పొందిన విద్యార్థులకు పారిశ్రామిక రంగంలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఏటీసీ శిక్షణ పూర్తి చేసిన ప్రతి విద్యార్థికి వివిధ పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. విద్యార్థులు శిక్షణ కాలంలో కష్టపడి చదివి సంపూర్ణ నైపుణ్యాన్ని పొందాలని, వారికి కావలసిన పుస్తకాలను ఉచితంగా అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు పరికరాలు కల్పించాలని దానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించి నివేదికలు అందజేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మణుగూరు తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో తెలంగాణ 11వ ఎన్ సి సి ఖమ్మం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్సిసి క్యాంపును సందర్శించారు. ఈరోజు ప్రారంభమైన ఈ ఎన్ సి సి క్యాంపు 17వ తారీఖు వరకు పది రోజులు పాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 700 మందితో ఈ క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్యాంప్ కమాండెంట్ కల్నల్ సంజయ్ కుమార్ భద్ర, క్యాంప్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్నల్ నవీన్ యాదవ్ లను కలిసి క్యాంపు వివరాలు, శిక్షణ, శిక్షణానంతరం ఉద్యోగ అవకాశాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్యాంపు సజావుగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. క్యాంపు ప్రదేశంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్సిసి శిక్షణ ద్వారా క్రమశిక్షణ, నాయకత్వం దేశ సేవ వంటి విలువలు పెరుగుతాయన్నారు. జిల్లాలో రథం గుట్ట వంటి సహజ సౌందర్య ప్రదేశాలను ఎన్సిసి అడ్వెంచర్ క్యాంపులకు వినియోగించుకోవచ్చని, దీని ద్వారా జిల్లా పర్యాటక రంగంలో మరింత ప్రాధాన్యతను పొందుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీఓ వెంకటేశ్వర రావు ఐటిఐ సూపరింటెంట్ జ్యోతిరాణి, ఏటీవోలు జీ.వీ కృష్ణారావు, వేణు గోపాల్, ఏటీసీ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎన్‌సిసి క్యాంపును సందర్శించిన కలెక్టర్



**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం మండలంలోని మిట్ట గూడెం డిగ్రీ బాలుర కళాశాలలో జరుగుతున్న ఎన్‌సిసి క్యాంపును జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ఈ సందర్భంలో కల్నల్ కమాండింగ్ ఆఫీసర్ సంజీవ్ కుమార్ భద్ర క్యాంప్ గురించి కలెక్టర్‌కు వివరిస్తూ ఖమ్మం, కొత్తగూడెం, వరంగల్ తదితర జిల్లాల నుండి 700 క్యాడెట్స్ వచ్చారని సోమవారం రిజిస్ట్రేషన్ ప్రారంభించి తరగతులను ఈనెల 9 నుండి ప్రారంభించి 17వ తేదీతో ముగుస్తామని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఈ విధంగా శిక్షణ ఇవ్వడం చాలా ప్రాముఖ్యమని వారు భవిష్యత్తులో అన్ని రకాల ఆర్మీ, పోలీస్, మరికొన్న రంగాలలో తదితర శాఖలకు వెళ్లడానికి ఈ శిక్షణ, సర్టిఫికెట్లు ఉపయోగకరమని అన్నారు. శిక్షణ నిమిత్తం రథం గుట్ట, తుమ్మలచెరువు తదితర ప్రాంతాలను ఉపయోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కల్నల్ నవీన్ యాదవ్, కళాశాల ప్రిన్సిపల్ రవి, మండల తహసీల్దార్ మణిధర్, ఎంపీఓ ముత్యాలరావు, ఆయా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి వైద్యానికి చేయూత

## మానవత్వం చాటుకున్న అనుచరులు



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** తీవ్ర అనారోగ్యంతో ఇబ్బంది పడుతు కొత్తగూడెంలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ చిన్నారి కుటుంబ పరిస్థితి తెలుసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనుచరులు, ఛత్రపతి శివాజీ మహారాజ్ సేన స్పందించారు. భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ మండలం నాగారం కాలనీ చెందిన కేసు కృష్ణమాచారి రేవతి దంపతుల కుమార్తె జ్ఞాన్విక తీవ్ర అనారోగ్యం పాలై శ్వాస కోశ వ్యాధితో ఇబ్బంది ఎదురవడంతో చిన్నారి చికిత్సకు రోజుకు లక్ష రూపాయలు ఖర్చు అవుతుందన్న విషయం పాల్వంచ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభిమానులు యూత్ కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ దృష్టికి తీసుకు రాగా. స్పందించిన చీకటి కార్తీక్ ఛత్రపతి శివాజీ మహారాజ్ సేన అధ్యక్షులు జోగు ప్రదీప్ మరికొందరితో కలిసి తక్షణ సహాయంగా 30వేలు అందించి, త్వరలోనే వీలైనంత ఎక్కువ ఆర్థికసాయం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కసనబోయిన రామ్మూర్తి, నరేందర్, నాగారం ఉపసర్పంచ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హామీలను వెంటనే నిలబెట్టుకోవాలి

## ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జమలయ్య




**ప్రజాపక్షం /కొత్తగూడెం టౌన్ :** కాంగ్రెస్ పార్టీ గడిచినఎన్నికలలో ఆటో డ్రైవర్ల కి సంవత్సరానికి 12000 ఇస్తాము అని హామీని నిలబెట్టుకోవాలని తక్షణమే అమలు చేయాలి సోమవారం నాడు స్థానిక శేషగిరి భవన్ లో ఆటో వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం పట్ట ఆటో యూనియన్ సమావేశంలో ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య మాట్లాడుతూ .రాష్ట్ర ప్రభుత్వం 2023 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలి అన్నారు. ఆటో మోటార్ కార్మికులందరికీ సంవత్సరానికి 12000 రూపాయలు తక్షణమే అందజేయాలని చెప్పారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని ఆటో డ్రైవర్ల విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. మహాలక్ష్మపథకం ద్వారానష్టపోయిన ఆటో కార్మికులకి ప్రభుత్వమే తరుడు పార్టీ ఇన్సూరెన్స్ చేయించాలి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇచ్చే ఇందరమ్మ ఇళ్లల్లో నిరుపేదలైన ఆటోడ్రైవర్లకి అవకాశం కల్పించాలి అన్నారు.55 సంవత్సరాలు నిండిన మోటార్ ఆటో కార్మికులకు పింఛన్ సౌకర్యం ఏర్పాటు చేయాలి . కార్పొరేట్ స్కూల్ లలో ఆటో మోటార్ కార్మికుల పిల్లలకి ఫీజులో రాయితీ కల్పించాలి కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మర్రి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ఆరేళ్ల కృష్ణ, పట్టణ కార్యదర్శి ఎస్కే పాష, దేశి, కిరణ్, మండ గాబ్రియేల్, మంద శ్రీనివాస్, భద్రం, విజయ్, రాంబాబు సురేష్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ప్రజావాణికి స్పందన




**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురంలో సోమవారం జరిగిన ప్రజావాణికి ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని మండల తహసీల్దార్ మణిధర్ అన్నారు. ఈసందర్భంగా సోమవారం రైతు వేదిక నందు జరిగిన ప్రజావాణిలో తహసీల్దార్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 14 దరఖాస్తులు వచ్చాయని, వచ్చిన ప్రతి దరఖాస్తును ఆయా శాఖ అధికారులకు పంపించామని, ప్రతి దరఖాస్తును తప్పక పరిష్కరిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీవో ముత్యాలరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు-కొత్తగూడెం ప్రధాన రహదారిపై ప్రమాదం

## బస్సు, ట్రాక్టర్ ఢీకొని.. డ్రైవర్, కండక్టర్, ముగ్గురు ప్రయాణికులకు స్వల్ప గాయాలు






**ప్రజాపక్షం/అశ్వాపురం:** బస్సు ట్రాక్టర్ ఢీ కొని డ్రైవర్, కండక్టర్, ముగ్గురు ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయిన సంఘటన అశ్వాపురం మండలం మిట్టగూడెంలోని మణుగూరు, కొత్తగూడెం ప్రధాన రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మణుగూరు డిపోకి చెందిన బస్సు మణుగూరు నుండి ఖమ్మం వైపుకు వెళ్తుండగా మిట్టగూడెం వద్ద మణుగూరు, కొత్తగూడెం ప్రధాన రహదారిపై బైక్‌ను తప్పించబోయి ఇటుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ బస్సు ఎదురు ఎదురుగా బలంగా ఢీ కొన్నాయి. దీంతో ట్రాక్టర్ పూర్తిగా ధ్వంసం కాగా బస్సులో ఉన్న బస్సు డ్రైవర్, కండక్టర్, ముగ్గురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. 108 వాహనంలో క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కండక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అశ్వాపురం పోలీసులు కేసు నమోదు చేశారు. అదే విధంగా సోమవారం మరొక ప్రమాదంలో చోటు చేసుకుంది. మండలంలోని జగ్గారం వద్ద ఆర్టీసీ బస్సు ఆటోను ఢీ కొట్టింది. సోమవారం సాయంత్రం ఖమ్మం నుండి మణుగూరు వస్తున్న ఖమ్మం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరికి ప్రాణాపాయం కాకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈప్రమాదంపై అశ్వాపురం పోలీసులకు సమాచారం అందగానే సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదంపై విచారణ చేపట్టారు. ఈప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ప్రమాదం జరిగిన రెండు ఘటనలపై ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు






**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మండల పరిధిలోని పినపాక పట్టినగర్ గ్రామంలో ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొట్టిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ఈవిషయంపై స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. టిఎస్04 ఈడబ్ల్యు4142 నెంబర్ గల కారు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న మహిళలకు తీవ్రగాయాలు అయ్యాయి. ఈవిషయంపై ఎస్ఐ మేడ ప్రసాద్‌ను వివరణ కోరగా 100డయాల్‌కు ప్రమాదంపై సమాచారం అందడం జరిగిందని, వెంటనే కానిస్టేబుల్ అక్కడి వెళ్లగా కారుకు సంబంధించిన వ్యక్తులుగాని, ప్రమాదానికి గురైన వారు కానీ లేరని, ఈ ప్రమాదంలో ఎటువంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

# ఘనంగా టిఎల్ఎం మేళా



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** మండలంలోని మండల పరిషత్ పాఠశాలల్లో నిర్వహించిన మండల స్థాయి టిఎల్ఎం మేళా స్థానిక జెడ్‌పిహెచ్‌ఎస్ ఆళ్లపల్లి ఎంఆర్సి నందు సోమవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండలంలో ఉన్న అన్ని మండల పరిషత్ పాఠశాలల్లో అనేకమైన వినూత్నమైనటువంటి రీతిలో బోధనోపకరణాలు తయారు చేసి ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో బోధన ఉపకరణాలు తయారు చేసినటువంటి ఎంపీపీఎస్ బోడాయికుంట మండల ప్రథమ స్థానంలో నిలిచింది. ఎంపీయుపిఎస్ పాతూరు ద్వితీయ స్థానం, ఎంపీపీఎస్ ఆళ్లపల్లి తృతీయ స్థానం, ఎంపీపీఎస్ వలసల నాలుగో స్థానం, ఎంపీపీఎస్ మర్కోడు ఐదో స్థానం, ఎంపీపీఎస్ లొద్దిగూడెం ఆరో స్థానంలో నిలిచాయి. మండల స్థాయిలో గెలుపొందిన ఈ పాఠశాలలు జిల్లా స్థాయిలో జరిగేటటువంటి టిఎల్ఎం మేళాకు హాజరుకానున్నాయని, ఈకార్యక్రమంలో పాల్గొని బహుమతులు పొందిన ఆరు పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులకు మండల ఎంఈవో కే శాంతారావు, మర్కోడు కాంప్లెక్స్ హెచ్ఎం బి బాబులాల్ అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో న్యాయనిర్ణేతలుగా హెడ్మాస్టర్ ఎల్ రాందాస్ నాయక్, ఏ రామకృష్ణ, ఎం శ్రీనివాసరావులు పాల్గొన్నారు. ఏహెచ్ఎం మర్కోడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈసం ముత్తయ్య, టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హతిరామ్, మండల నాయకులు వీరన్న, బొజ్జ సురేష్, ఉపాధ్యాయురాలు పి నారాయణమ్మ, ఈ సమ్మక్క, విజయ, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్తెనపల్లి రామకృష్ణ 25వ వర్ధంతి

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సిపిఎం సత్తుపల్లి రూరల్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సత్తుపల్లి రావి వీర వెంకయ్య భవనంలో బండి వేలాద్రి అధ్యక్షతన సత్తెనపల్లి రామకృష్ణ 25 వర్ధంతి వేడుకలు ఘ నంగా నిర్వహించారు. ఈ వర్ధంతి సభలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యుత్ సంస్కరణలు, ప్రపంచ బ్యాంకు వ్యతిరేక పోరాటంలో 2000 ఆగస్టు 28 నాడు తీవ్రంగా గాయపడి సెప్టెంబర్ 8 నాడు చికిత్స పొందుతూ కామ్రేడ్ సత్తెనపల్లి రామకృష్ణ మృతి చెందాడని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, మండల కమిటీ సభ్యులు అయినంపూడి సనందరావు, కావూరి వెంకటేశ్వరరావు, బెజవాడ లక్ష్మీ నారాయణ, అంగోతి చిట్టెమ్మ, సీతామహాలక్ష్మి, రమాదేవి, ఫరీదా తదితరులు పాల్గొన్నారు.

# అంతర్‌జిల్లా దొంగల ముఠా అరెస్ట్

**- రూ.12 లక్షలు విలువ చేసే సొత్తు రికవరి**
**- వివరాలు వెల్లడించిన ఏసిపి రమణమూర్తి**





**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్‌జిల్లా దొంగల ముఠా సభ్యులను ఖమ్మం పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి పన్నేడు లక్షల రూపాయల విలువ చేసే బంగారు, వెండి ఆభరణలను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంభందించి ఖమ్మం టౌన్ ఏసిపి ఎస్‌వి రమణమూర్తి సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. అన్నపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన చల్లా వెంకటేశ్వర్లు కారు డ్రైవర్‌గా పనిచేస్తూ ఖమ్మ ముస్తాఫానగర్‌లో నివాసం ఉంటున్నాడు. ఇతనికి భద్రాచలం శ్రీరాంనగర్ కాలనికి చెందిన దేవనబోయిన మహేష్ అలియాస్ బాతు ఖమ్మంలోని ఓ బట్టల దుకాణంలో సెల్స్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. వారి ఇద్దరి మద్యం పరిచయం ఏర్పాడింది. అవసరాలకు ఖర్చుల నిమిత్తం దొంగతనాలు చేయడం మొదలు పెట్టారు. ద్విచక్రవాహనంపై తిరుగుతూ ఒంటరిగా ఉన్న మహిళలను టార్గెట్ చేసి వారు నడిచి వెళ్లే వారిని వెంబడించి మహిళల మెడలో బంగారు అభరణాలు తస్కరించి ఉడాయించేవారు. అంతేకాకుండా తాళం వెసిన ఉన్న ఇళ్లను గుర్తించి ఎవరూలేని సమయంలో వాటిని పగుల గొట్టి ఇళ్లలోని విలువైన బంగారు, వెండి అభరణాలు దొంగిలించి ఇతర ప్రాంతాలకు తరలించి వాటి అమ్మి వచ్చిన సొమ్ముతో ఇద్దరు జల్సాలు చేసేవారని ఏసిపి తెలిపారు. ఇలా ఈ ఏడాది మార్చి నుంచి ఇప్పటి వరకూ ఖమ్మం టూటౌన్, వన్‌టౌన్ పరిధిలోని సహకార్‌నగర్, ఎన్‌ఎస్‌టి రోడ్డు, బైపాస్‌రోడ్డు , మామిళ్లగూడెం,



సంభానీనగర్ ప్రాంతాల్లో వాహనాలపై తిరుగుతూ నడిచివెళ్లే మహిళల మెడలో బంగారు గొలుసులు తస్కరించడమే కాకుండా రోటరీనగర్, బ్యాంక్‌కాలనీ, సంభానినగర్‌లోని పలు ఇళ్లల్లో వరుస చోరీలకు పాల్పడి బంగారు అభరాణాలు దొంగిలించారని ఏసిపి తెలిపారు. ఖమ్మం నగరమే కాకుండా ఖమ్మం అర్బన్, రూరల్, కామేపల్లి, బోనకల్, వేంసూర్, సత్తుపల్లి, ఏన్కూర్ పోలీసుస్టేషన్లతో పాటు కొత్తగూడెం త్రీటౌన్ పోలీసు స్టేషన్ల పరిధిలో వీరిపై మొత్తం 26 చోరీ కేసులు నమోదైయాయని ఏసిపి రమణమూర్తి తెలిపారు. సోమవారం ఖమ్మం బైపాస్‌రోడ్డు కొత్తబస్టాండ్ సమీపంలో టూటౌన్ సిఐ బాలకృష్ణ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీచేస్తుండగా ద్విచక్రవాహనంపై వెళ్తున్న నిందితులను నిలిపి తనిఖీచేయగా వారివద్ద అనుమానాస్పదంగా బ్యాగ్ కనిపించగా తీసి పరిశీలించగా అందులో బంగారు అభరణాలు ఉండటంతో ఆరా తీయగా చోరిల విషయం బయటపడిందని ఏసిపి వివరించారు. నిందితులను స్టేషన్‌కు తరలించి విచారించగా వరుస చోరీల విషయం బయటపడిందని పేర్కొన్నారు. వీరి నుంచి మొత్తం 16 లక్షల విలువ చేసే 127 గ్రాముల బంగారు, 500 గ్రాముల వెండి అభరణాలు, మూడు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకుని నిందితులను కోర్టుకు రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఏసిపి తెలిపారు. ఈ సమావేశంలో సిసిఎస్ ఏసిపి సర్వర్, వన్‌టౌన్, టూటౌన్, అర్బన్, సిసిఎస్ సిఐలు కరుణాకర్, బాలకృష్ణ, భానుప్రకాశ్, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ పకడ్బందీగా అమలు

**- అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ జిల్లా టాస్క్‌ఫోర్స్ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రెండు వరకు స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని, విద్యాశాఖ, సంక్షేమ శాఖ, ఇంటర్మీడియట్ అధికారుల సహకారంతో ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ గురుకులాల్లోని బాలికలందరికీ స్పెషల్ క్యాంపు ఏర్పాటు చేసి వైద్యుల ద్వారా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, అనీమియా, టిబి వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయన్నారు. గైనకాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్, ఇయర్స్ స్పెషలిస్ట్, దర్మటాలజిస్టు, డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవలను వినియోగించుకోవాలన్నారు. జిల్లాలోని ప్రతి గర్భిణీ మహిళ ఏఎన్‌సి చెకప్ చేయించుకునేలా చూడాలని, పిల్లలకు అవసరమైన ఇమ్యునైజేషన్ దోసులు సకాలంలో అందించాలన్నారు. మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌వో ఎ. పద్మశ్రీ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి కళావతి బాయి, వైద్య ఆరోగ్య శాఖ వివిధ విభాగాల అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను పరిష్కరించాలి : అదనపు కలెక్టర్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. తూటికుంట్ల గ్రామ రైతులు అమరావతికి వెళ్లు రోడ్డు నిర్మాణంలో 61, 64 సర్వే నెంబర్ వద్ద కొత్త బంధం చెక్ డ్యాం వరద నీళ్లు వెళ్లుటకు ఒక కానా మాత్రమే నిర్మిస్తున్నారని అది సరిపోక మొన్న కురిసిన భారీ వర్షాలకు పంట పొలాల మీద వెళ్లడం జరిగిందని మరో కానతో బ్రిడ్జి నిర్మాణం చేయాలని దరఖాస్తు చేశారు. ఖమ్మం నగరం బుర్హాన్‌పురంకు చెందిన యనమందల కృష్ణ బాబు తన కుమారుడు యనమందల వేణుగోపాల్ తెలంగాణ రాష్ట్రం కోసం మరణించాడని అమరుల కుటుంబాలకు ప్రకటించిన ప్రభుత్వ ఉద్యోగం తమ కోడలికి ఇప్పించాలని కోరుతూ, పెనుబల్లి మండలం మర్లకుంట గ్రామానికి చెందిన జొన్నలగడ్డ హారిక తనకు ఎస్సి గురుకుల పాఠశాలలో ఎనిమిదవ తరగతి సీటు ఇప్పించాలని కోరుతూ, ఖమ్మం నగరానికి చెందిన ఎం. సుశీల తనకు సొంత ఇల్లు లేదని డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు లేదా ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేశారు. అర్జీదారుల నుండి వచ్చిన ఆయా దరఖాస్తులను పరిశీలించి సత్వరమే వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఎ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

## వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా బోళ్ల గంగారావు



**ప్రజాపక్షం/వైరాః** వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా కాంగ్రేస్‌లో చురుకైన నాయకత్వం కలిగి ఉన్న వ్యక్తి జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్‌కు ప్రధాన అనుచరుడు యాదవ కులానికి చెందిన బోళ్ల గంగారావు వైరా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. కాంగ్రేస్ కుటుంబానికి చెందిన గంగారావు జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ గెలుపు కోసం ఎంతో శ్రమించాడు. భట్టివిక్రమార్క పాదయాత్రలో జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్‌తో కలిసి పాల్గొన్నారు. అన్ని విధాల పార్టీకి విధేయుడిగా ఉన్న పార్టీని నమ్ముకున్న వ్యక్తికే వ్యవసాయ మార్కెట్ కమిటీ కట్టబెట్టారు. అదేవిధంగా వైస్ చైర్మన్‌గా సత్తుపల్లి నియోజకవర్గం తల్లాడకు చెందిన కాపు సుధాకర్‌ను నియమించారు. వైరాకు మూడు డైరెక్టర్లు, కొణిజర్లకు ఐదు, తల్లాడకు ఐదుగురు డైరెక్టర్లను నియమించారు.

## మద్యం తాగి డ్రైవ్ చేయకండి : ఎస్ఐ



**ప్రజాపక్షం/వైరాః** మద్యం తాగి వాహనాలు నడపకండి, ప్రమాదాలకు గురికాకండి అని వైరా ఎస్సై పుప్పాల రామారావు అన్నారు. సోమవారం వైరా పోలీస్‌స్టేషన్ నందు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి ఎస్సై రామారావు కౌన్సిలింగ్ నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరుగుతాయని ఆ ప్రమాదాల వలన ఎంత నష్టం జరుగుతుందో ఒకసారి ఆలోచించండి. ఏదైనా జరిగితే మీ కుటుంబం ఎలాంటి నష్టపోతాదో అదేవిధంగా ప్రమాదంలో ఎదుటి వారికి కూడా ఏదైనా జరిగితే వారి కుటుంబం ఎంత నష్టపోతుందో ఆలోచించాలి. మద్యం తాగి డ్రైవ్ చేయవద్దు అని ఆయన వారికి సూచించారు. ఇటీవల కాలంలో మద్యం మత్తులో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిని జరిమానా చెల్లించే విధంగా లోక్‌అదాలత్‌లో పరిష్కరించేందుకు మధిర పంపించడం జరిగింది అన్నారు. ప్రతిఒక్కరూ వాహనాలు తోలేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని జాగ్రత్తలు లేకపోతే జరిగే ప్రమాదాల వలన మనం ఎంతో నష్టపోతామని ఎస్సై రామారావు తెలిపారు.

## ప్రియాస్ బ్యూటీ పార్లర్ ప్రారంభం




**ప్రజాపక్షం/వైరాః** వైరాలోని వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం ఎదురుగా ప్రియాస్ బ్యూటీ పార్లర్‌ను ప్రముఖ వైద్యులు డాక్టర్ కాపా చంద్రకళ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యూటీషియన్‌లో నిష్ణాతులైన మెండం ప్రియాంక వైరాతో పాటు చట్టుప్రక్కల గ్రామ ప్రజలకు బ్యూటీషియన్ సేవలు అందుబాటులో తీసుకురావడం సంతోషకరమని అన్నారు. అనంతరం బ్యూటీషియన్ మెండం ప్రియాంక మాట్లాడుతూ ఫేసియల్ మేకప్, ఫంక్షన్ మేకప్, బ్రయిడల్ మేకప్, మెహందీ, పిగ్మెంటేషన్, హెయిర్ వాష్, హెయిర్ కలరింగ్ వంటి సేవలు అందుబాటులోకి తీసుకొచ్చామని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బొంతు సమత, మాజీ కౌన్సిలర్లు మాదినేని సునీత, మరికంటి డేడికుమారి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిని విధుల నుంచి తొలగించాలని డిపిఓకు వినతి



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** మండల పరిధిలోని బచ్చోడు తండా గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న గంజి విద్యాసాగర్‌ను విధుల నుంచి తొలగించి ఆయన స్థానంలో కొత్తవారిని నియమించాలని ఖమ్మం జిల్లా పంచాయతీరాజ్ అధికారి ఆశాలతకు యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోతు సురేష్‌నాయక్ వినతి పత్రం అందించారు. గ్రామంలో ప్రజల మధ్య వివాదాలను సృష్టిస్తూ విధులకు ఆటంకం కలిగిస్తూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో చేరవేయటంలో విఫలమవుతున్న పంచాయతీ కార్యదర్శి విద్యాసాగర్‌ను విధుల నుంచి తొలగించి ఆయన స్థానంలో కొత్త వారిని నియమించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో బచ్చోడు తండా పలువురు నాయకులు ఉన్నారు.

## టీపీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం




**ప్రజాపక్షం/సత్తుపల్లిః** టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన గాంధీ భవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డీసీసీ అధ్యక్షులు, టీపీసీసీ ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్‌లు, అనుబంధ సంఘాల ఛైర్మన్‌లు, కార్పొరేషన్ చైర్మన్‌లు, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కో ఆర్డినేటర్లు, జిల్లా కమిటీ పరిశీలకులు, అధికార ప్రతినిధులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.